

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# బార్లను తలపిస్తున్న బ్రాందీ షాపులు

- గల్లీకో బెల్ట్.. సీఎం ఆదేశాలు డోంట్ కేర్ - ఎం.ఆర్.పి.కే విక్రయాలు పెద్ద జోక్







150 మంది సీటింగ్ ఉన్న ప్యారడైజ్ వైన్ షాప్ , 100 మందికి పైగా కూర్చునేలా ఎస్.ఎల్.వి.

**హిందూపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

బార్ అండ్ రెస్టారెంట్లను తలదన్నేలా వందలాదిమంది సీటింగ్ కెపాసిటీలతో హిందూపురంలో వైన్ షాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని రహమత్పురం సర్కిల్లో ఉన్న ప్యారడైజ్ వైన్ షాపు, తెలుగు తల్లి సర్కిల్ సమీపంలో ఉన్న ఎస్.ఎల్.వి. వైన్స్ తదితర మద్యం దుకాణాల్లో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అడ్డదారుల్లో అక్రమార్జనకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్న ఎక్సైజ్ శాఖ జీవో ఆదేశాలు పెద్ద జోక్ గా మారాయి. వైన్ షాపులో క్వార్టర్ బాటిల్ పై రూ. 15 రూపాయలు అదనంగా వసూలు చేస్తుండగా బెల్ట్ షాపుల్లో అయితే బేఖాతరు చేస్తుండడంతో ఎక్సైజ్ శాఖ అధికారుల్లో కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. కాగా టిడిపి కి సంబంధం లేని వారు నిర్వహిస్తున్న రెండు వైన్ షాపుల్లో ఇప్పటికీ ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరుగుతుండడం విశేషం. ఈ రెండు దుకాణాలను కూడా ఎలాగైనా దెబ్బకొట్టి అవి మూతపడేలా చేయాలని అధికార పార్టీ వైన్ షాప్ నిర్వాహకులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. బెల్ట్ షాపు నిర్వహిస్తే బెల్టు తీస్తానన్న సీఎం ఆదేశాలను హిందూపురం నియోజకవర్గంలో అదే పార్టీ తెలుగు తమ్ముళ్లే అపహాస్యం చేస్తున్నారు. ముదిరెడ్డిపల్లి లో బెల్ట్ షాపులు ఏకంగా బార్లను తలపించేలా భారీగా నిర్వహించడంతో అక్కడి ప్రజలు, ముఖ్యంగా





విచ్చలవిడిగా నిర్వహిస్తున్న దృశ్యాలు

ఏకంగా రూ. 30 వరకు మందుబాబులతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. చేసేదేమీ లేక వారు తిట్టుకుంటూ కొనుగోలు చేసుకునే పరిస్థితి నెలకొంది. ప్యారడైజ్ వైన్ షాపులో దాదాపు 150 మంది కూర్చుని మద్యం సేవించే విధంగా సీటింగ్ ఏర్పాటు చేశారు. అదే రీతిలో ఎస్ ఎల్ వి షాపులో వందమంది కూర్చునే సౌకర్యాలను కల్పించారు. హిందూపురం టౌన్, రూరల్ ప్రాంతాల్లో ఉన్న ఇతర షాపుల్లో ఇదే దృశ్యాలు కనబడతాయి. రెండు వైన్ షాపులు మినహా అన్ని అధికార పార్టీ వారే సిండికేట్ గా ఏర్పడి సాక్షాత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలనే మహిళల్లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. వారం రోజులు చీరలు నేసి సంపాదించి న కూలి సొమ్మును బెల్ట్ షాపులో ఏర్పాటు చేసి మరీ నిర్వాహకులు దోచుకుంటడం ఎక్సైజ్ శాఖ రూపొందించిన రూల్స్ ను మద్యం షాపు నిర్వాహకులు బ్రేక్ చేస్తే తొలుత జరిమానాలు ఆ తర్వాత ఏకంగా లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అవి ఇక్కడ అమలు కావడం లేదు. ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేక చేతులెత్తేస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## కొనకొండ్ల సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు పొంచివున్న ముప్పు..!

-సత్యసాయి మంచినీటి పథకం ట్యాంకు చుట్టూ మట్టికట్టకు నెర్రలు -రోజు రోజుకు పెరుగుతున్న ట్యాంకు గట్లకు ఏర్పడిన చీలికలు -20 యేళ్లుగా 16 గ్రామాలకు తాగునీటికి అందిస్తున్న ట్యాంకు



కొనకొండ్ల గ్రామంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, ట్యాంకు గట్లు నెర్రలు చీలిన దృశ్యాలు ⟷





**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల పరిధిలోని కొనకొండ్ల గ్రామంలోగల సత్యసాయి మంచినీటి పథకంకు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు ముప్పు పొంచిఉన్నట్లు స్పష్టమౌతోంది. ట్యాంకు మట్టికట్టకు 20నుంచి 30చోట్ల పెద్దఎత్తున నెర్రలుచీలడంతో ట్యాంకుభవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారేపరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు పక్షం రోజుల క్రితం నుండి ట్యాంకు మట్టి కట్ట నెర్రలు మొదలై పెద్దవైనట్లు తెలుస్తోంది. ఈ ట్యాంకుద్వారా మండలంలోని 16గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జరుగరానిది జరిగి ట్యాంకుకు గండ్లు పడక ముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే...కొనకొండ్ల గ్రామంలో సత్యసాయి మంచి నీటి పథకం ద్వారా 20 సంవత్సరాల క్రితం సమ్మర్ స్టోరేజీ ట్యాంకును నిర్మించి చుట్టుప్రక్కల 16 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయితే గత కొన్ని రోజుల నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు దక్షిణం, పడమర గట్లకు అనేక చోట్ల నెర్రలు రావడంతో ట్యాంకు ఎప్పుడైనా తెగిపోయే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో మరో 4 నెలలకు సరిపడా నీరు నిల్వ ఉందని తెలుస్తుండగా ఉన్నఫలంగా భారీ వర్షాలు కురిస్తే నెర్రలు చీలి బలహీనపడ్డ గట్లు తెగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించకుండా అనుభవజ్ఞులతో ట్యాంకు గట్ల పటిష్ఠతను తనిఖీ చేయించి వెంటనే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో 16 గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు పడక తప్పవని స్పష్టమవుతోంది.

## అంజన్న సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథశర్మ

**గుంతకల్లు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



స్వామివారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఇఒ కె.వాణి

మండలంలోని కసాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథశర్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ కె.వాణి, వేద పండితులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందచేశారు.

# సంక్షేమం,అభివృద్ది కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

- క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,
- రాష్ట్రంలో రాబోయే ఒకటిన్నర సంవత్సర కాలంలో 2 వేల ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపై తిరగడానికి చర్యలు చేపడుతున్నాము. - రాష్ట్ర రోడ్డు మరియు రవాణా, క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న క్రీడా శాఖ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, క్రీడా వికాస కేంద్రం ను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే స్వామి

**మడకశిర టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త,**

రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్డు మరియు రవాణా, క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలో పర్యటన భాగంగా మడకశిర నియోజకవర్గం నందు పలుఅభివృద్ధి కార్యక్రమాలలో మంత్రివర్యులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ:గత ప్రభుత్వంలో వేల డీఎస్సీ పోస్టుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది , ఇటీవల పోలీస్ శాఖలో వివిధ పోస్టులు భర్తీ చేయడం జరిగింది, మే నెలరెండవ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నాం కర్నూలులో 2000కోట్లతో కడప ఎస్సి జెడ్ 2000కోట్లతో పనులు చేపడుతున్నాం గోదావరి జలాలతో రాయలసీమ జిల్లాల ను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు కూటమి ప్రభుత్వం మడకశిరలో నవ యుగ కంపెనీకి అతి పెద్ద సోలార్ పార్కుకు తొలి విడతగా రూ.7500 కోట్లతో జీవో విడుదల చేసిందన్నారు. అనంతరం మంత్రివర్యులు క్రీడా సముదాయాన్ని పరిశీలించారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బాల్ బ్యాడ్మింటన్ హాలును, టేబుల్ టెన్నిస్ ను. క్యారం బోర్డును మంత్రివర్యులు పరిశీలించారు. అనంతరం కదిరి అనంతపురం వయా ముదిగుబ్బ, బత్తలపల్లి బస్సు






కొత్తబస్సు సర్వీసులను ప్రారంభిస్తున్న రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు భూమి పూజ నిర్వహిస్తున్న క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీని గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాం గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ విధమైన అభివృద్ధి జరగలేదు సంక్షేమమని చెప్పి సంక్షేమంకూడా ఇవ్వలేనిపరిస్థితి దాపురించింది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలలలోనే అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టి నా ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 16500 చేపడుతున్నాడని తెలిపారు.రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇందులో భాగంగానే మడకశిర లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది రాబోయే నాలుగు సంవత్సరాలలో లోపల నా శాఖపరంగా మడకశిరలో అన్ని అభివృద్ధి పనులు చేపడతాం. అంతకు మునుపు స్థానిక ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతమైన మడకశిరనియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15వేల కోట్లతో అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు సర్వీసు లను, కదిరి రాయచోటి వయ గాండ్లపెంట, ఎన్ పి కుంట బస్సు సర్వీసులను మంత్రివర్యులు ప్రారంభించారు, అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాల స్థాపనకు భూమి పూజ కార్యక్రమాల్లో మంత్రివర్యులు పాల్గొన్నారు అనంతరం మడకశిర ఆర్టీసీ డిపో నందు మంత్రివర్యులు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## పన్ను 5శాతం రాయితీతోపాటు పాతబకాయిదారులు 50శాతం వడ్డీ మాఫీకి 3రోజులే గడువు

-నగరప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి

**అనంతపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను 5శాతం రాయితీతో చెలి ంచడానికి, గత 2024-25 సంవత్సరం మార్చి 31లోపు దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించని వారికి 50శాతం వడ్డీ మాఫీ చెల్లించడానికి ప్రభుత్వం కల్పించిన గడువు మరో మూడు రోజులు మాత్రమే వుందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి విజ్ఞప్తి చేశాడు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇప్పటికే స్వచ్ఛంధంగా నగర ప్రజలు తరలివచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని, ఈ రాయితీపై నగరంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు ఆటోల్లో మైక్‌ల ద్వారా ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నాడు. అదేవిధంగా రెవెన్యూ అధికారులైన లక్ష్మిదేవి, విజయకుమార్‌లు ఆర్ఐలు, సచివాలయ అడ్మిన్‌లతో బృందాలుగా వెళ్లి తమదైన శైలిలో ప్రణాళిక రూపొందించుకుని మొండి బకాయిదారులతో సంప్రదింపులు చేసి పన్ను వసూలు చేయడానికి కృషి చేస్తున్నారన్నాడు. నగర ప్రజలు కూడా అధికార, సిబ్బందికి తమదైన శైలిలో పూర్తిసహాయ సహకారాలు అందిస్తున్నందుకు కమిషనర్ అభినందనలు తెలిపాడు. ఆదివారం సెలవు దినమైనప్పటికీ ప్రస్తుత నగరపాలక సంస్థలోని కౌంటర్లతో పాటు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని సకాలంలో పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశాడు.

**రూ.12కోట్లు వసూలు:** కేవలం ఈ ఏప్రిల్ నెలలో ఇప్పటికే రూ.12 కోట్లు ఇంటి, ఖాళీ స్థల పన్నులు వసూలైయ్యాయని, ఇంత పెద్ద మొత్తంలో గతంలో ఎన్నడూ వసూలైన దాఖలాలు లేవని, ఈ పన్ను వసూళ్లకు సమిష్టిగా కృషి చేస్తున్న రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్‌లకు కమిషనర్ అభినందనలు తెలిపాడు.



## ఆర్డీటీ సమస్యను ముఖ్యమంత్రి దృషికి తీసుకెళ్తా

- రాయదుర్గం ఎమ్మెల్యేకాలవ శ్రీనివాసులు



ఆర్డిటి సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో**

ఆర్డీటీకి విదేశీవిరాళాలు కొనసాగించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఆ సంస్థ ప్రతినిధులకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యేకాలవశ్రీనివాసులు హామీ ఇచ్చారు. అనంతపురంలోని కాలవస్వగృహంలో శనివారం సంస్థ ప్రతినిధులు శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డిలు కలసి సమస్యను విన్నవించారు. విదేశీ విరాళాల రిజిస్ట్రేషన్ లైసెన్సు రెన్యూవల్ ఆపివేయడంతో సంస్థకు విదేశీ విరాళాలు ఆగిపోయాయని తెలిపారు. దాంతో రాయలసీమతో పాటు ఇతరాత్ర వెనుకపడ్డ ప్రాంతాల్లో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్య, వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోనున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. పేదల కోసం పనిచేస్తున్న సంస్థ నిర్వాహణకు న్యాయం చేయాలని కోరారు. ఈ అంశంపై మంత్రి నారా లోకేష్ బాబు ఇదివరకే కేంద్రంతో చర్చలు జరుపుతున్నారని కాలవ వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఆర్డీటి పరిరక్షణ కోసం రేపు జెడ్పీ కౌన్సిల్ హాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి. జగదీష్

**అనంతపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఆర్డీటి ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టడుతున్న తరుణంలో పరిరక్షిం చుకోవడం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఆహ్వానిస్తున్నామని ఈ నెల 28న స్థానిక జెడ్పీ కౌన్సిల్ సమావేశపు హాలులో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ పేర్కొ న్నాడు. స్థానిక సిపిఐ కార్యాయలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తదితరులు మా ట్లాడారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఆర్డీటి అనేది ప్రధానం గా పేదల సంస్థ అని ప్రస్తుతం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటోందనా న్నరు. ఈ పరి స్థితి నుంచి ఆర్డీటిని కాపాడుకోవడానికి కేంద్రం చొరవ చూపాలన్నాడు. ఈ ఆర్డీటి 1969 నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు కర్నూలు, చిత్తూరు, మహబూబ్‌నగర్ వంటి వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పరిరక్షణ కోసం, ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం గృహనిర్మాణలు, వి ద్య, వైద్యం, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా చెక్ డ్యాంలు, వాటర్‌షెడ్లను నిర్మించిందని, అలాగే వివిధ రూపాల్లో జీవనో పాధి మెరుగుపరుచుకోవడం కోసం ఉచిత శిక్షణలు అందజేసి ఆర్థికంగా స్వత ంత్ర్య ప్రతిపత్తితో జీవనం సాగించే దిశగా బృహత్తర కార్యక్రమాలు చేపట్టిం దన్నా రు. రాష్ట్రంలో, దేశంలో విపత్తులు సంభవిం చినపుడు తన వంతు సహకా రం అందించిన ఘనత ఆర్డీటిది. అలాగే ప్రతి ఏడాది గ్రామీణ ప్రాం తాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు కుల, మతాలకు అతీతంగా చేరదీసి ఎనో ్న లక్షల విద్యార్థులకు ఉచితంగా విద్యను అభ్యసిం చడానికి ఆర్థిక సహాయం అందజేసిన విషయం ప్రజలకు తెలిసిందే. ఈ తరుణంలో ఫారెన్ కంట్రుబ్యూషణ్ రెగులేషన్ యాక్ట్‌ను కేంద్రం రెన్యూ వల్ చేయకుండా నిలిపివేసిందని, కావున విదేశాల నుంచి వచ్చే నిధులు సంస్థకు నిలిచి పోతాయని దీనివల్ల ఆర్టీసి పేదలకు అం దజేస్తు న్న సేవలు కూడా పూర్తిసా యి నిలిచిపోయే ప్ర మాదం వుందన్నారు. ఈ ఆర్డీటి పరి రక్షణకు సహకరించాలని సిపి ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామ కృష్ణ ముఖ్య మంత్రి చంద్రబా బు నాయుడుకు ఇప్పటికే లేఖ రాశాడని ఆయన తెలిపాడు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ కరోనా విపత్తు సంభ వించినపుడు ఆర్టీసి వైద్యసేవలు ప్రజలు మరువలేనివని, ఆర్టీడి అంటే గ్రామా లు అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముద్రవేసుకుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ం చేపడుతున్న పి4 పథకం ఆర్టీడి 1969 నుంచే అమలు చేస్తోం దన్నారు. ఇలాంటి సంస్థ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుందని, ఈ సంస్థను పరిరక్షిం చుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్ సిలు, మాజీ ఎం ఎల్ఏలు, ఎంపిలు, ఎంఎల్‌సిలతో పాటు మంత్రు, మాజీ మం త్రులతో పాటు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘా లు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజాసంఘాలు కలిసి రావాలని, ఈ నెల 28న జెడ్పీ సమావేశపు హాలులో ఆర్టీడి పరిరక్షణ కోసం కార్యాచరణ రూపొ ంది ంచి సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తగు ప్రణాళిక తయారు చేయడానికి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు మల్లికార్జున, రాజారెడ్డి, నారాయణ స్వామి, శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జగదీష్, జాఫర్ తదితరులు

# క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించండి



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య.

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

హిందూపురం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో అక్రమ మద్యం రవాణా కాకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య, అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీరామ్ అన్నారు. శనివారం ఎక్సైజ్ అధికారులు హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న తనిఖీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు రికార్డులు పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలను త్వరగా క్లియర్ చేయాలని కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించాలని కల్తీ అరికట్టేలా కళ్ళు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు కర్ణాటక మద్యం రాష్ట్రంలోకి రాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని అదేవిధంగా అనుమానితులను పాత ముద్దాయిలను బైండోవర్ చేయాలని రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదు అయితే పిడిఎఫ్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య సిబ్బంది ఉన్నారు.

# ఉచిత ఇంటర్ విద్యకు దరఖాస్తు చేసుకోండి

**హిందూపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్య అందించేందుకు శ్రీ చిన్మయి సేవ ట్రస్ట్ తరపున టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఎస్. వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు, అంతేకాక ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు ,కావున ఆసక్తిగల విద్యార్థులు సంప్రదించు నెంబర్లు 7013721155,7416054685 .ఈ పరీక్షను పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో మే 1,2,3 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఉంటుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల జాబితాను తీసుకురావాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని హిందూపురం నియోజకవర్గం లోని పదవ తరగతిలో 500 పైన మార్కు సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 26ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణమునకు చెందిన 127 గెజిట్ కు చెందిన మద్యము దుకాణమునకు మరల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వంచే కేటాయించడంజరిగింది.అనంతపురం జిల్లాలోని 10 ఎక్సయిజ్ స్టేషన్ లో దరఖాస్తులు స్వీకరిచబడును. దరఖాస్తు స్వీకరించు చివరి తేది 03.05.2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్ లైన్ / ఆఫ్ లైన్/ హైబ్రిడ్ పద్ధతులలో అయిన దరఖాస్తులు స్వీకరించబడును. తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుము 2,00,000.00. 05.05.2025 తేదీన కలెక్టర్ గారి ఆధ్వర్యంలో రెవిన్యూ భవనము నందు ఉదయం 10.00 గంటలకు లాటరీ నిర్వహించడం జరుగుతుంది.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోగలరు అని కళ్యాణదుర్గం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎండి షేక్ హసీన భాను ఒక ప్రకటనలో తెలిపారు.

# పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో కళ్యాణదుర్గంలో బాంబు డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలను అప్రమత్తం చేస్తూ ముఖ్యమైన ప్రాంతాలలో బాంబు డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం పట్టణములోని టీ సర్కిల్ గాంధీ చౌక్ ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలలో స్థానిక డిఎస్పి రవిబాబు నేతృత్వంలో పట్టణ పోలీసులు బాంబు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమానాస్పరిస్థితిలో ఎవరైనా సంతరిస్తున్నట్లు గుర్తిస్తే డయల్ 100 ,102 కు సమాచారం అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ యువరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జీవించండి

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

గొడవలు, అల్లర్ల జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని హిందూపురం ఒకటో పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు స్థానిక ప్రజలకు సూచించారు. శనివారం పట్టణంలోని గడ్డంలో ఒకటవ పట్టణ పోలీసు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల నివాసాలతో పాటు రౌడీ షీటర్ల నివాసాలను అక్రమ మద్యం విక్రయించే నివాసాలను తనిఖీచేశారు. రోడ్డు భద్రత, బాల్యవివాహాలు, సైబర్క్రైమ్, మహిళలకు శక్తియాప్, తదితర వాటి పై అవగాహనకల్పించారుఈకార్యక్రమంలో ఎస్సైశ్రీధర్సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### శస్త్ర చికిత్సలకు ఎంపికైన 22 మంది కంటి రోగులు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



ఉచిత కంటి వైద్య శిబిరానిలో ఎంపికైన రోగులను కడప ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

పట్టణంలో శనివారం లయన్స్క్లబ్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం రోగులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా 50మంది కంటి రోగులను పరీక్షించి 22 మందిని కంటిశుక్లాలు ఉన్నరోగాలను సేస్టార్ చికిత్సలకోసం ఎంపిక చేసినట్లు లయన్స్క్లబ్ అధ్యక్షులు పగడాలమల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కంబాల తిమ్మారెడ్డి, కంటి వైద్య నిపుణులు కళ్యాల చిన్నమల్లప్ప కడప, దుర్గం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పాటిల్ ఉదయ్ కుమార్ రెడ్డి మేడా ప్రభాకర్ శెట్టి వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైప్ లైన్ మరమ్మత్తులు



మరమ్మత్తులు చేయిస్తున్న సర్పంచ్ సందీప్ కుమార్.

**బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామము నందు త్రాగునీటి పైప్ లైన్ కి సంబ న్దిచినగేట్ వాల్వును దురుద్దేశంతో ఎవరో దుండగులు పగుల గొట్టం డంతో త్రాగునీటి కి ఇ బ్బంది కలగడంతో సర్పంచ్ సందీపంకుమార్ స్పందించి మరమ్మత్తులు చేయించడం జరిగింది.

# తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు

**లేపాక్షి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేపాక్షి మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాల నుండి ప్రజలు,రైతులు కార్యాలయానికి పనిమీద వస్తుంటారన్నారు. వారి దాహార్తిని తీర్చేందుకు రెవిన్యూసిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్పేర్కొన్నారు. వేసవికాలం ముగిసేంతవరకు చలివేంద్రం నిర్వహిస్తామని తహశీల్దార్పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, ఆర్ఐ ప్రమీలమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండూరులో రాగుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి కన్వీనర్

**లేపాక్షి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



రాగులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండల కన్వీనర్

మండలంలోని కొండూరు గ్రామంలో రాగుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ప్రారంభించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ సుమియాభాను, కార్యదర్శి రమేష్కుమార్ల నేతృత్వంలో కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. రాగి పంట సాగు చేసే రైతులు రాగులు అమ్మదలుచుకున్నట్లయితే రాగి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి గిట్టుబాటు ధరకు అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచు సిద్ధార్థ, మాజీ సర్పంచు శివప్ప, అశ్వర్థ, సిద్ధలింగప్ప, రైతులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేటిఎస్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ వర్ధంతి

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘురామమూర్తి

పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాల నందు గణితశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో భారతీయ గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి మాట్లాడుతూ ప్రపంచానికి శ్రీనివాసరామానుజన్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన గణిత సూత్రాల మీద నేటికి పరిశోదనలు జరుగుతూ సమాజానికి ఉపయోగపడుతున్నాయని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ యస్.శ్రీనివాసులు, ఎమ్.గురుమూర్తులు, అధ్యాపకులు బాల నరసింహులు, కె.లక్ష్మీనారాయణ, జిసివి ప్రసాద్, జి.కోదండ రాములు, బి.దేవదాస్, రఘు, జి.బాబు, సి.దొడ్డనాగప్ప, లీలావతి, అమిర్హుస్సైన్, పాల్ రాజ్, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ఆర్డీటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ను ఆహ్వానించిన ట్రస్ట్ చైర్మెన్

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



మంచో ఫెర్రర్ ఆహ్వానిస్తున్న ట్రస్ట్ చైర్మెన్ బద్దేనాయక్

అనంతపురం నగరంలోని ఆర్డీటి సంస్థ కార్యాలయంలో శనివారం ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బుద్దేనాయక్ ఆర్డీటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ను మర్యాదపూర్వకంగా కలిసి ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మే నెలలో నిర్వహించనున్న ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించామన్నారు. ఫాధర్ ఫెర్రర్ ఆశయ సాధనలో భాగంగా ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ పని చేస్తుందన్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్ మాట్లాడుతూ ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పై ప్రశంసలఉ కురిపిస్తూ ట్రస్ట్ మరింత ముందుకెళ్లాలని తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

# పట్టణంలో పోలీసులు ముమ్మర తనిఖీలు....

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



పట్టణంలో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

కళ్యాణదుర్గం పట్టణంలోని బస్టాండు మరియు చుట్టుపక్కల ప్రదేశంలో బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్స్క్వాడ్ తో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం సబ్డివిజన్ అధికారి రవిబాబు పర్యవేక్షణలో పట్టణ ఇన్స్పెక్టర్ యువరాజ్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో డాగ్స్క్వాడ్ మరియు బాంబు స్క్వాడ్లతో పాటు ఏపిఎస్ఆర్టీసి బస్టాండ్ నందు మరియు చుట్టపక్కల ప్రాంతాలల్లో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు మరియు అనుమానాస్పద వస్తువులు, వాహనాలు కనబడితే డైల్ 100/112 మరియు ఇన్స్పెక్టర్ 949010284పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ చేయించుకోండి

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



రేషన్ షాపులను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ నాగరాజు

పట్టణంతో పాటు మండలంలో ఉన్న రేషన్ కార్డు లబ్దిదారులు అందరూ ప్రభుత్వ నిబంధనల మేరకు చౌకధరల డిపోవద్ద ఈకేవైసీ నమోదును రెండు రోజులోపల చేయించుకోవాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. శనివారం పట్టణంలో పలు రేషన్ డిపోలను ఆయన తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్కార్డు లబ్దిదారులుఅందరూ తప్పకుండా ఈకేవైసీనమోదు చేసుకోవాలని లేకపోతే వ్యక్తికి సంబంధించిన యూనిట్ తొలగించబడుతుం దని, ప్రజలు దీనిని గమనించాలని, తప్పక ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది, రేషన్డీలర్లు పాల్గొన్నారు.

# షర్మిలపై కేసు నమోదు చేయండి

**హిందూపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఇంటర్నల్ టెర్రరిస్ట్ అని పేర్కొన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలపై కేసు నమోదు చేయాలని స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ సీనియర్ జర్నలిస్ట్ చక్రపాణి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శనివారం ఈ మేరకు సీఐ రాజగోపాల్ నాయుడుకు ఫిర్యాదును అందించి, షర్మిల నోటి దురుసు వ్యాఖ్యల వీడియో ఫుటేజ్ లను కూడా సిఐ కి అందజేశారు. పశ్చిమ బెంగాల్లో క్రిస్టియన్ల ను మోడీ హత్య చేయించారని, ఇలాంటి ఎన్నో ప్రేలాపనలు చేసిన షర్మిలపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి హిందూపురం కోర్టుకు తీసుకురావాలని చక్రపాణి సిఐను కోరారు. ఈ విషయంపై సీఐ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించి కేసు నమోదు పై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇసుక మేటలను పరిశీలించిన రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ



ఇసుక మేటలను పరిశీలిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ

**కణేకల్లు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగేపల్లి తదితర గ్రామాల్లోని ఇసుకమేటలను శనివారం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ వారి సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ మాట్లాడుతూ వ్యవసాయ భూముల పైన ఇసుకమేటలు కప్పుకున్నందువలన వీటి పైన కూడా మనము వ్యవసాయం చేయవచ్చు అన్నారు. ఈ ఇసుక మేటలు భూములలో 140అడుగులలో నీరు పుష్కలంగా లబిస్తుందన్నారు. ఈ భూములలో అల్ల నేరేడు పంట సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ ఇసుక మేటలు భూములలోఏ పంటలో వేస్తే రైతులకు అందంగా ఉంటుందో అనే నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్ దృష్టికి అందిస్తామన్నారు. ప్రతి ఏటా తమ పొలాల్లోకి ఇసుక రేణువులు వచ్చి పంటలు దెబ్బతింటున్నాయని గతంలో లాగానే ఈ ఇసుక బెడ్లు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డైరెక్టర్కి ఆ గ్రామ రైతులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శివప్రసాద్, క్వాలిటి కంట్రోలర్ గోపిచంద్, పిడి సలీంబాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, రైతులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి

**కంబదూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

కంబదూరు మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులు ఈనెల 30వతేదీలోపు ఈకేవైసీ చేయించుకోవాలని మండల తహశీల్దార్ బాలకిషన్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల వివరాలు రేషన్ షాప్ డీలర్, రెవెన్యూ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ పాస్ యంత్రంలో విఎస్ డబ్ల్యూ ఎస్ మొబైల్ అప్లో వేలిముద్రలు వేయించుకోవాలని ఆయన సూచించారు.

# రాయల నాటి హంగులతో...రాతి కట్టడంతో ఆంజనేయుని ఆలయం పునఃప్రతిష్ఠకు రెడీ

### - చుండూరువాండ్లపల్లిలో ఈ నెల 30న ఆంజనేయ ఆలయం పునఃప్రతిష్ఠాపన

**గోరంట్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

గ్రామస్తులు, దాతలు, అలయకమిటీ సభ్యుల సహాయ, సహకారాలతో ఆంజనేయస్వామి దేవాలయం పునః ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు శుక్రవారం నుండి ప్రారంభించారు. గోరంట్ల మండలం చుండూరువాండ్లపల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి గుడి, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన నిర్వహించునున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గతంలో వున్న పురాతన ఆంజనేయస్వామి దేవాలయాన్ని తొలగించి అదే స్థానంలో లక్షలాది రూపాయలు వెచ్చించి గుడి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభించనున్నారు. ఈ గుడి నిర్మాణం మొత్తం రాతితోనే ఎంతో సుందరంగా నిర్మించారు. గుడి ముందు భాగాన 42 అడుగుల ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు కలశస్థాపన, సాయంత్రం ఐదు గంటల నుండి గురు ప్రార్థన గణపతి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు కలశారాధన, జలధివాసం, సాయంత్రం శ్రీరామచంద్రస్వామి హోమము నిర్వహించనున్నారు. 28వ తేదీన శ్రీరుద్ర పారాయణము నారాయణ ఉపనిషత్తు పారాయణములు. సాయంత్రం పావమాన సూక్త హోమము, ఆదివాసాంగ హోమం. 29న జ్ఞానాధివాసము, వస్త్రాది వాసము, అన్న ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం హాజరైన వారికి అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను గోరంట్ల భాస్కరక్షేమేంద్రశర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి భక్తాదులంతా ముందుకు రావాలని కోరారు. ఈ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాలకు చెందినవారు, వృత్తిరీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించారని వారందరికీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదు రోజులు భక్తులంతా పై కార్యక్రమాల్లో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# శ్రీరంగనాథస్వామికి పంచామృతాభిషేకాలు



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

# తాగునీరు లేక గొంతలు, సాగునీరులేక పంటలు ఎండుతున్నాయి..!

- వారం రోజులుగా గ్రామానికి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది
- లైన్మెన్లు లేక రైతులే విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకొంటున్నారు
- ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్కు రైతులతో కలిసి విన్నవించిన నెరమెట్ల సర్పంచ్



ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్కు రైతులతో కలిసి వినతిపత్రం అందిస్తున్న నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వారం రోజులుగా గ్రామానికి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో తాగునీరు లేక ప్రజల గొంతులు, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని మండల పరిధిలోని నెరమెట్ల గ్రామ సర్పంచ్ బి,యోగేంద్రరెడ్డి, రైతులు కోరారు. శనివారం వారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్కు కలిసి గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, విద్యుత్శాఖ లైన్మెన్ లేక రైతులే ఎల్సీలు తీసుకొని విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకొంటున్న ఫోటోలును, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామానికి సీపీడబ్ల్యూ స్కీమ్ కింద నీటి సరఫరా జరుగడంలేదని బోరు బావులు నీటిని ద్వారా పంపింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని గత వారం రోజులుగా పూర్తిగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగునీటికి విపరీతమైన ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. వ్యవసాయం కూడా చాలా ఇబ్బందిగా మారిందని, గత పది రోజుల క్రితం రైతులు రబీసాగు కింద వేరుశెనగ, ప్రత్యుత్పత్తి సజ్జలతోపాటు వివిధ రకాలైన ఉద్యాన పంటలు వేయడం జరిగిందని విద్యుత్ సరఫరాలేక పంటలకు నీరు పెట్టుకోలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. విద్యుత్ లైన్మెన్ లేకపోవడంతో రైతులే ఎల్సీలు తీసుకొని కరెంటు స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకొంటున్నారని ఏదైనా ఊహించని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదన్నారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం



ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం పుట్టపర్తి మండలంలోని మార్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అందుతున్న 104 మొబైల్ వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫైరోజా బేగం గారు మాట్లాడుతూ, 104 సేవల ద్వారా గర్భవతులకు, బాలింతలకు, వృద్ధులకు, పడకనుండి లేవలేని వారికి, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు ఆరోగ్య విద్యను ప్రజల్లో పెంపొందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని స్వీకరించి, వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎవరికైనా అస్వస్థత కలిగిన పక్షంలో వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ తనఖీలో మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల పర్యవేక్షణ జరిగింది. వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్లు వెంకట రమణ, చంద్రకళ, ఆరోగ్య కార్యకర్తలు శివ, రాధమ్మ, ఆశా కార్యకర్తలు సునంద, రత్నమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి గ్రంథాలయంలో ఉచిత సమ్మర్ క్యాంప్

**కనగానపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో రేపు సోమవారం 284 2025 తేదీ నుండి0662025వరకు 40 రోజులు వేసవి విజ్ఞాన శిక్షణశిబిరము (ఉచిత సమ్మర్ క్యాంపు) నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి గోవిందు తెలిపారు. ఉచిత సమ్మర్ క్యాంపులు 40 రోజులు జరుగునని వీటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రతిభా పురస్కారాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**యాడికి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ప్రతిభా పురస్కారాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈడిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు 450 మార్కులు పైన, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు 500 మార్కులు పైన సాధించిన వారు ఈ ప్రతిభా పురస్కారాలకు అర్హులన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలో 800 మార్కులుపైన, ప్రైవేటు కళాశాలలో 900 మార్కులుపైన మార్కులు వచ్చిన వారు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థులు మే 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు మార్కుల మెమో, ఆధార్కార్డు, కుల ధ్రువీకరణ పత్రం జత చేసి ప్లాట్ నెంబర్ 311 అనన్య అపార్ట్మెంట్ ప్రియాంక నగర్, అనంతపురం అనే చిరునామాకు లేక 7989038176, 9985604329, 8790790435 నెంబర్లకు వాట్సాప్ ద్వారా దరఖాస్తులు పంపాలని సంఘం అధ్యక్షులు విశ్వనాథ్, సెక్రెటరీ మనోహర్, కోశాధికారి విజయ్కుమార్లు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలను అందచేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి - డివైఎఫ్ఐ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏ ప్రిల్ 26 ప్రభాతవార్త

డీఎస్సీ అభ్యర్థులు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కసాపురం రమేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ.. అనేక పోరాటాలు ధర్నాలు అరెస్టుల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 7 సంవత్స రాల తర్వాత 16347 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీన్ని డివైఎఫ్ఐగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్సీకి గత 7 సంవత్సరాల నుంచి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు అనేక సమస్యలు ఈ నోటిఫికేషన్ లో కనిపిస్తున్నాయి. కావున ఈ కింది సమస్యలను పరిష్క రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పోస్టులు తక్కువగా ఉన్న అనంతపురం ఒంగోలు విజయనగరం నెల్లూరు జిల్లాలో పోస్టులు పెంచాలి, ఒకే జిల్లా ఒకే పరీక్ష పేపర్ ఉండాలి, హెవీ సిలబస్ ఉన్నందువల్ల ప్రిపేర్ అవ్వడానికి 70 90 రోజుల సమయాన్ని పొడిగించాలి, వయోపరి మితి 47సం పెంచాలి, ఏపీపీఎస్సీ పరీక్షలు జూన్ 1626 వరకు డీఎస్సీ జూన్ 6జూలై 6 వరకు ఉండడంవల్ల రెండు పరీక్షలు రాసేవారికి ఇబ్బందిగా ఉంటుంది, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఇంటర్, డిగ్రీలో 40 శాతానికి తగ్గించాలి. బీఈడీ, టెట్, డైట్ లో 40 ఇచ్చారు కానీ డీఎస్సీలో 45 అంటే ఇపుడు వారు ఎలిజిబుల్ కావడం లేదు. సమస్యలే వుంటపు పరిష్కారం చేయ కపోతే కూటమి ప్రభుత్వం పై ఆందోళనకు దిగవ లసి వస్తుం దని అని తెలి పారు. ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ నాయకులు చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి డీఎస్సీ అభ్యర్థులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 26 ప్రభాతవార్త

విలేజ్ క్లినిక్ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వైద్యాధిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ గత నెల 21వ తేదీనుండి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అధికారులకు విన్నవించిన వారు పెడచెవిని పెడుతూ సమస్యల పరిష్కా రానికి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 2019 సంవత్సరంలో విలేజి క్లినిక్లలో పనిచేయడానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను నియమించారని అప్పట్లో నిర్ణయించిన వేతనం ఇప్పటికీ కొనసాగుతుండడం వల్ల అనేకమంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని అన్నారు. జాతీయ ఆరోగ్య భద్రత పథకంలోని అన్ని కేడర్ల సిబ్బందికి 23 జీతాలు పెంచినప్పటికీ తమకు మాత్రం పెంచకుండా ఉన్నత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపని పక్షంలో ఈ నెల 28వ తేదీ నుండి పూర్తి స్థాయి విధులను బహిష్కరించి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని,23 వేతన సవరణ చేయాలని, పని ఆధారి త ప్రోత్సాహకాల సవరణ, నిర్దిష్ట మైన జాబ్ చార్ట్, ఈపీఎఫ్ పున రుద్ధరణ, క్లినిక్ అద్దెబకా యల చెల్లింపు, ఎఫ్ ఆర్ ఎస్ నుండి మినహాయింపు ఇంక్రిమె ంట్ పాలసీ హెచ్ ఆర్ఏ పెంపు ఎక్స్ గ్రేషియా, పితృత్వ సెలవులు వంటి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ భ్రమరాంబ దేవికి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గణేష్ ప్రధాన కార్యదర్శి సత్యమయ్య కోశాధికారి హరినాథ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు శీబా ప్రియాంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు

## టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైసిపి నాయకుడు అంజన్‌రెడ్డి
### - పరామర్శించిన వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని రఘునాథపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు అంజన్‌రెడ్డిపై ఇటీవల కొందరు టీడీపీ నాయకులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో గాయపడిన అంజన్‌రెడ్డిని శనివారం వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి వ్యక్తిగతంగా గ్రామానికి వెళ్లి పరామర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. దాడికి గల కారణాలను విచారించారు. వైఎస్ఆర్‌సిపి నా యకులు, కార్యకర్తలు అధైర్య పడకుండా ధైర్యంగాఉండాలని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి వెళ్లి ఇటీవల ఉద్యోగం రాలేదని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న సి.హరి నాథ్‌రెడ్డి (28) కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం జిల్లా నాయకు లు ఎన్‌వి. నారాయణ, గురురెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎల్.నాగరాజు, యూత్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, ఏకుల నాగేపల్లి రంగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాయాన్ని చూపుతున్న వైఎస్ఆర్‌సి నేత అంజన్‌రెడ్డి



హరినాథ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

## కన్నుల పండుగగా అరుణాచలేస్వరుని అనుస్టానం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 26 ప్రభాతవార్త

అనంతపురం వేదికగా మాస శివరాత్రిని పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అరుణాచలేశ్వరుని అనుష్టాన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది శనివారం జి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అనుష్టాన కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణతో పాటు అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఎంపీ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అరుణాచలం నుంచి తీసుకువచ్చిన స్వామి ఉత్సవమూర్తులకు ఉదయం 7గం.ల నుండి గో పూజ, 8గం.లకు గణపతి పూజ, సుబ్రమన్యేస్వర స్వామి పూజ, 9గం.ల నుండి 11 గం.ల వరకు మహా రుద్రాభిషేకం, 11:30 నుండి 1:30వరకు కల్యాణోత్సవం అనంతరం నారాయణ సేవ, సాయంత్రం 5గం.లకు జ్యోతి పూజ, 108 రకాల హారతులు తో మంగళ హారతి మొదలగు కార్యక్రమాలను అరుణాచలం నుండి విచ్చేసిన పురోహితులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నారాయణ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
### - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతను సన్మానిస్తున్న రమణారెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ 10 నెలల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని వైసిపి జిల్లా అధ్యక్షులు అన ంత వెంకటరామిరెడ్డి సూచిం చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర విభాగం ఉపాధ్యక్షునిగా నియమితులైన రమణారెడ్డి శని వారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి తనను నగర కమిటీలో నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామ న్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర కింద వరి ధాన్యం సేకరణ



రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి సోము శేఖర్

గార్లదిన్నె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని శనివారం మండల వ్యవసాయ అధికారి పి.సోమ శేఖర్ సందర్శించారు.. ఈ సంద ర్భంగా వరి పంట కొనుగోలు చేసే రైతులతో మాట్లాడుతూ గార్లదిన్నె మండలంలోని రబీ 2024 సీజన్లో 2200 ఎకరాలు వరి పంట సాగు చేశారని ఇందులో 700 ఎకరాలు వరి పంట కోత జరిగిందన్నారు..ఇంకా 1500 ల ఎకరాలు వరి పంట కోత దశలో వుందని తెలిపారు..పిఏసిఎస్ జంబులదిన్నె వారి ఆధ్వర్యంలో వరి పంట ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు ప్రభుత్వం మద్ద త్తు ధర 2300రూపాయలు ఇస్తుందన్నారు..ఈ పంట నమోదు మరియు ఈకెవైసి (బయో మెట్రిక్) చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వానికే మద్దతు ధరకే వరి ధాన్యాన్ని అమ్మాలని కోరారు..అలాగే తేమ లేక నిమ్ము శాతం 17శాతం కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు..వ్యర్థ పదార్థాలు, మట్టి, రాళ్లు, పెళ్లలు మొదలగునవి 1శాతం కంటే తక్కువగా ఉండేలా చూడాలన్నారు.. చెడిపోయిన, రంగు మా రిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం 5శాతం కంటే తక్కువగా ఉం డేలా చూసుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మార్తాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది వీఏఏ నరేష్,ఎంపీఈఓ ప్రభావతి మరియు రైతులు పాల్గొన్నారు.

## వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నరేందర్‌రెడ్డి నియామకం

అనంతపురంసిటీ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మద్దిరెడ్డి నరేందర్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావం నుంచి విద్యార్థి విభాగంలో క్రియాశీలకంగా పని చేస్తూ పలు పదవులను నరేంద ర్‌రెడ్డి నిర్వర్తించారు. నరేందర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్య క్షునిగా పార్టీ నియమించింది. విద్యార్థి విభా గంనేతగా అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే నరేంద ర్‌రెడ్డికి రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా నియ మించడం పట్ల పలు వురు ఆయనను అభినందించారు. తన నియామ కానికి సహకరించిన పార్టీ నేతలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.



నరేందర్‌రెడ్డి

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

గార్లదిన్నె ఏప్రిల్ 26ప్రభాతవార్త

శాఖ గ్రంథాలయం గార్లదిన్నెలో విద్యార్థులకు ఇస్తున్న ఈ సుదీర్ఘ వేసవి విరామాన్ని సద్వినియోగం చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆధీనంలో ఉన్న అన్ని గ్రంథాలయాలలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తుంది. ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు జరిగే ఈ వేసవి శిబిరం లో కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు,పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పుట, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడును. కావున విద్యార్థులు ఈ వేసవి శిబిరాలకు హాజరై సృజనాత్మకతను పెంచుకునేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని గార్లదిన్నె శాఖ గ్రంథాలయ అధికారి శిరీష శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

## కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

నల్లచెరువు, ఏప్రిల్ 26 ప్రభాత వార్త.

జమ్మూ కాశ్మీర్లో పర్యటనపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా నల్లచెరువు మండల కేంద్రంలోని భాజపా మైనారిటీ జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్ తలమర్లవాండ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హర్షవర్ధనాయుడు మండల గ్రామ ప్రజలు కలిసి పోలీస్ స్టేషన్ నుండి బసాండ్ కూడలి వరకు శని వారం సాయంకాలం వేళలో నల్ల బ్యాడ్జీలతో ధరించి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీని నిర్వహించారు మండల వ్యాప్తం గా ఉన్నటువంటి ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో పాల్గొని పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు పలుకుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భాజపా మైనారిటీ జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ. జమ్ము కాశ్మీర్ పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు 24 మంది మృతి చెందగా వారికి నివాళులర్పిస్తూ పహల్గాం ఉగ్ర వాదుల దాడికి మండల వాసులు అందరూ ఖండిస్తూ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ వచ్చిన తర్వాత అక్కడ ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉన్న సమయంలో ఇలాంటివి జరగడం చాలా బాధాకరమని ప్రజలు కాశ్మీర్లో ఉన్న అందాలను భారతదేశంలో నుండి నలుమూలల పర్యాటకులు వాటి అందాలను తిలకించ డానికి పర్యటకులకు అక్కడ పోవడంతో ఇలాంటి దుస్థితి రావడం అక్కడున్న.పాకిస్తాన్



కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు

అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో

ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకమైన ప్రజలను నిర్దయతో కాల్చి చంపిన సందర్భంగా అనంత పురం లోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి కొవ్వొత్తుల ర్యాలీ అనంతపురం పట్టణంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో "హిందూ ముస్లిం భాయి భాయి.. ఉగ్రవాదం నసించాలి.. అవసరమైతే దేశం కోసం ప్రాణాలర్పిస్తాం" అనే నినాదాలతో మాజీ సైనికులు హోరెత్తించారు. పట్టణంలోని ప్రజలు ఈ నినాదాలుతో కలిసి మాతో ప్రయాణించారు. ఈ కార్యక్రమం అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు, ఇండియన్ వెటర్న్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వరరావు, బి.రవికుమార్, మహమ్మద్ గౌస్, హుస్సేన్ ,పెంచలయ్య, ఈశ్వరయ్య, ఇ.రంగారెడ్డి, ఇ.నాగిరెడ్డి, అనేకమంది మాజీ సైనికులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక
### - జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాల సంస్థ అనంతపురం ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలోని వివిధ శాఖా గ్రంథాలయాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు శివ నారాయణశర్మ, జాయింట్ కలెక్టర్, పర్సన్ ఇన్చార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ, ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి రమ జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలలో గల జిల్లా గ్రంథాలయం, వివిధ శాఖ గ్రంథాలయాలలో ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు 28-04-2025 నుంచి 06-06-2025 వరకు నిర్వహజంచడం జరుగుతందుని కార్యదర్శి పి.రమ తెలిపారు. వేసవి శిక్షణ శిబిరముల ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలను పరిచయం చేయడం. వారిలో గల వివిధ నైపుణ్యాలను వెలికి తీసి వాటికి పదును కలిగించడం. జ్ఞాపక శక్తిని పెంపొందించడం, పుస్తకాలు చదవడం వలన పఠనా శక్తి కథలు చెప్పడం వినడం వలన వారి జ్ఞాపకశక్తి పెంపొందించడం. ప్రతిరోజు కార్యక్రమ వివరాలు ఉదయం 8:00 నుంచి 8:30 గంటల వరకు కథలు వినడం, 8:30 నుంచి 10:00 వరకు పుస్తకం చదవడం, పుస్తక సమీక్షలు 10:00 నుంచి 10:10 వరకు విరామం. 10:10 నుంచి 11:00వరకు ఇండోర్ గేమ్స్ చెస్, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ పెయింటింగ్, డాన్స్, జీ.కే. వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకొనవలెను. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వీరిని ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొనే టట్లు చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టు చేయాలి
### - ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్ చేయాలని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కోర్టు కేసు వలన ఆగిపోయిన స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీషు పదోన్నతులు కేసు పరిష్కరించబడినందున పదోన్నతులు చేపట్టాలి. మున్సిపల్ పాఠశాలలో నిలిచిపోయిన శిళీ హెచ్ఎం పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. ప్రభుత్వ, జిల్లా పరిషత్ సర్వీసు రూల్స్, మున్సిపల్ సర్వీసు రూల్స్ వేరుగా ఉన్నందున ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆగిపోయిన మున్సిపల్ ఉపాధ్యాయుల ఇంగ్లీష్ పదోన్నతులను వెంటనే చేపట్టాలి. టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో ఉన్న లోపాలను సరి చేయాలి. ఎస్‌సిఇఆర్‌టి ఉత్తర్వులు మేరకు 100 రోజుల పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులకు సెలవుల్లో హాజరైన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు ఉత్తర విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర అదన ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్స్ సుగుమంచి సురేష్, కృష్ణమోహన్, జిల్లా నాయకులు రాజశేఖర్, చలపతి, డేనియల్, మల్లికార్జున, రవి, రామాంజనేయులు, రామకృష్ణ సురేష్ నరసింహులు, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్రబాబు మృతికి యూటీఎఫ్ రాష్ట్ర సంఘం ప్రగాఢ సంతాపం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిం చడంతోపాటు, రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన నాగేంద్రబాబు మరణించడం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటుని వీరి మృతికి రాష్ట్ర సంఘం ప్రధాన సంతాపాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన జీవితకాలం కృషి చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల్లో సామాజిక దృక్పథాన్ని పెంచడానికి, అభ్యుదయ భావజాలాన్ని పెంచడానికి కృషి చేశారని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రజాసంఘాల ఉద్యమాలలో పూర్తి సహాయ సహకారాలన్నీ అందించిన మానవతా మూర్తిగా ఉన్నారని కొనియాడారు. వారి మృతి పట్ల యుటిఎఫ్ రాష్ట్ర సంఘం సంతాపాన్ని తెలియజేస్తుందని, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయ చంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లాల నాయకులు లింగమయ్య, గోవిందరాజులు, సుధాకర్, కోటేశ్వరప్ప, రమణయ్య, రామప్ప, సుబ్బరాయుడు, శేఖర్, మహమ్మద్, జిలాన్, శ్రీనివాసులు నాయుడు, నాగరాజు, హెండ్రీ, బి.కె.నారాయణ, రఘు, కృష్ణయ్య, జెవివి నాయకులు డాక్టర్ ప్రసూన, భాస్కర్ రామిరెడ్డి, శ్రీనివాసరావ్ రామాంజినమ్మ ఇతర ప్రజా సంఘాల నాయకులు విజయ భాస్కర్, లక్ష్మినారాయణ, గోవింద్ రెడ్డి, రమణారెడ్డి, రామాంజనేయులు, సూర్యుడు, సురేష్, ఓబుళపతి, రామాంజనేయులు రాజశేఖర్, నారాయణ, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



నాగేంద్ర బాబు (ఫైల్‌ఫోటో)

## మే 2 నుంచి కావమ్మ రామయ్య తిరుణాల

నంబులపూలకుంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

నంబులపూలకుంట సమీపంలో వెలసిన కావమ్మ మారయ్య తిరుణాల మహోత్సవం వచ్చే నెల 2వ తేదీనుంచి జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావమ్మ మారయ్య స్వాముల తిరుణాల ఉత్సవాల సందర్భంగా ముందస్తుగా ఆలయం వద్ద కూటమి నాయకులు భూమి పూజ చేశారు. శుక్రవారం సాయంత్రం గ్రామ పూజ, శనివారం సాయంత్రం కళ్యాణం, ఊరేగింపు, ఆదివారం అభిషేకం, పూజా కార్యక్రమం, సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.



మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

ఉగ్రవాదులు పై కేంద్ర ప్రభుత్వం గట్టి గా బుద్ధి చెప్పడం జరుగుతుందని ఆ దేశ ప్రజలకు సంక్షేమం చూడాలని పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని నరేంద్ర మోడీ పరిపాలన ఇంకా ముందుకు సాగుతు ందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలం బిజెపి అధ్యక్షులు కమ్మల వేమ నారాయణ పిటి ఆంజనేయులు జెరిపిటి శంకర ,చంటి రఘునాథ్ రెడ్డి. కరే రవిశంకర్. కేసీ వెంకటనారాయణ. కరుణాకర్ నాయుడు. రామాంజులు. వై రఘునాథ్ రెడ్డి. హైదర్ వలీ తదితరులు పాల్గొన్నారు

## ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోండి -తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి

యాడికి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

యాడికి మండల వ్యాప్తంగా ఈకెవైసి చేయించుకోవాల్సిన వారు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇంకా 2196 మంది ఈకెవైసి చేయించుకోని వారు వున్నారని వారు తమ పరిధిలోని ఎఫ్‌పి షాపు డీలర్ల వద్ద ఈకెవైసి చేయించుకోవాలన్నారు. లేకుంటే రేషన్ అలాట్‌మెంట్ రాదన్నారు. సదరు జాబితాలను ఇదివరకే ఎఫ్‌పి షాప్ డీలర్ల వద్ద, గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద వుంచడం జరిగిందని కావునా ఈకెవైసి జాబితాలో వున్నవారు అందరూ తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని తహశీల్దార్ తెలియచేశారు.

## 13వవార్డులో కార్డుదారులకు ఈకెవైసి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 13 వవార్డులో రేషన్‌కార్డుదా రులకు కౌన్సిలర్ రంగనాథరెడ్డి దగ్గరుండి ఈకెవైసి చేయించారు. కార్డుదారులకు ఈకెవైసి గడు వు ముగుస్తుండడంతో పెండింగ్ వున్న వారి ఇళ్లకు వెళ్లి ఈకెవైసి చేయిస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే జె.సి అస్మి త్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 13వ వార్డులోని గణేష్ నగర్. సుంకులమ్మ గుడి ప్రాంగణం ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ పెండింగ్ వున్న రేషన్‌కారుదారులకు ఈకెవైసి చేయించారు.



ఈకెవైసి చేయిస్తున్న కౌన్సిలర్ రంగనాథరెడ్డి

## ఉగ్రవాదుల దాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి
### - జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కుటుంబాల వారికి జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు. ఉగ్రవాదులు దాడులకు నిరసనగా మూడవ రోజు శనివారం సంతాపదినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ భారతీయు లపై ఉగ్రవాదుల దాడిని ఉపేక్షించ మన్నారు. ఉగ్ర మూకలను ఎరివేస్తామన్నారు. దేశ సమగ్రత శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించమన్నారు. ప్రపంచమే ఊహించని రీతిలో గుణపాఠం చెప్పి తీరుతామన్నారు. జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడవరోజు సంతాపదినం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కుందుర్తి నరసింహాచారి, తాడిపత్రి మండల అధ్యక్షులు కిరణ్‌కుమార్, యాడికి మండల అధ్యక్షుడు కోడి సునీల్, పెద్దవడుగూరు మండల అధ్యక్షులు షేక్‌దూదువలి, పట్టణ ఉపాధ్యక్షులు ఆయుబ్, గోపాల్, ప్రధాన కార్యదర్శులు రసూల్, శివ, హేమంత్, ఇమామ్, సుదర్శన్, వెంకటేష్, దస్తగిరి, యువరాజ్, రమేష్, పవన్‌కల్యాణ్, సాయి, మురళి, శివరాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కదిరి శ్రీకాంత్‌రెడ్డి

## తాడిపత్రి ఆర్టీసి బస్టాండ్‌లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు శనివారం తాడిపత్రి ఆర్టీసి బస్టాం డ్‌లో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగం గా తాడిపత్రి పట్టణ ఎస్ఐ గౌస్ ఆధ్వర్యంలో సిబ్బంది డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా ఆర్టీసి బస్టాండ్‌లోని కార్గో పార్శిల్ గదిలో తనిఖీలు చేశారు. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరగకుండా తనిఖీలు చేశారు. అనుమా నాస్పద వ్యక్తుల లగేజీలను ఫైనీ జాగిలం ద్వారా తనిఖీ చేసి పంపారు.



ఆర్టీసి బస్టాండ్‌లో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

## కక్షలు, కార్పణ్యాలు వద్దు - చదువు, అభివృద్ధే ముఖ్యం
### - తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దవడగూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కక్షలు, కార్పణ్యాలు వద్దని చదువు, అభివృద్ధే ముఖ్యమని తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్ కుమార్‌చౌదరి తెలియచే శారు. పెద్దవడుగూరు మండలం లోని సమస్యాత్మక గ్రామమైన అప్పేచెర్లలో శనివారం పర్యటించి గ్రామస్తులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలుంటే వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. అంతేగాని ప్రతి సమస్యకు గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో వుంటార న్నారు. జైలు శిక్ష అనుభవించి మీరు బయటకు వచ్చేసరికి మీకున్న వయసు అయిపోతుందని మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని కావునా ప్రతిదీ చట్ట పరిధిలో భూమి సమస్యలు గానీ ఇతర సమస్యలు గానీ కోర్టు పరిధిలో గాని తహశీల్దార్ దగ్గర గాని పరిష్కరించుకోవాలన్నారు. ఇంకా ఏవైనా మీకు సమస్యలు వుంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో ఎటువంటి గొడవలు గాని సమస్యలు గాని తలెత్తకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించా లన్నారు. అనంతరం గ్రామంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఏదైనా మళ్లీ నేరంలో పాల్గొంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. గ్రామంలో బాల్యవివాహాలు జరగరాదని 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేసినట్లయితే వారి బంధువులు, పురోహితుడు, సహకరించిన వారందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. అనంతరం ఎస్‌సి కాలనీలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి వారికి సమస్యలు ఏమైనా వున్నాయోమనని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పెద్దవడ గూరు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి

## టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ..మృతులకు కొవ్వొత్తుల ర్యాలీ

నంబులపూలకుంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జమ్మూ కశ్మీర్లోని పహల్గాం సమీపంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని మండల ప్రజలు, నాయకులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఉగ్రదాడిని ఖండిస్తూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్‌లో మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. భారతదేశం యొక్క గౌరవ ప్రతిష్టతను, దేశం యొక్క ఔన్నత్యాన్ని, ఐక్యతను ప్రపంచానికి చాటిచెబుతూ ఉగ్రమూకలకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలకు చెంపపెట్టుగా ఉంటూ, వీరమరణం పొందిన వారి కుటుంబాలకు అండగా నిలుద్దామని, భారతీయులంతా ఒకటే అని, ఉగ్రదాడిలో పాల్గొన్న టెర్రరిస్టులను ఉరి తీయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలోకెపి అంజనప్ప నాయుడు, సమీవుల్లా, రామమోహన్, ఇంతియాజ్, నాగార్జున, గంగులప్ప, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

